# Jeevan Aadhar Society

**Inspiring and Changing Lives**



# ANNUAL REPORT 2019-20

**Jeevan Aadhar Society**

Email: jeevanaadharsocietymhbd@gmail.com
Website: www.jeevanaadharsociety.org

Tel: 8099064649, 8897070282
H.No.3-86/1, Bethole,
Mahabubabad, Telangana-506105

# TABLE OF CONTENTS

About the society 3
- Jeevan Aadhar Society 3
- Vision 3
- Mission 3
- Objectives 4
- Our Journey 4

Projects 5
- Education 5
  - Badi-Bata Program 5
  - Children Rights 6
  - International Literacy Day Campaign 8
- Women Empowerment 9
  - Campaign on Violence against women 9
  - International Women's Day 12
- Health 16
  - World Food Day 16
  - HIV/AIDS Campaign 17
  - Breastfeeding week campaign 18
  - Poverty and Unemployment 19
- Natural Resources and Asset Building 21
  - World Environment Day 21
  - Harita-haram Program 22
  - Jal Shakthi Program 27
  - Co-Farming Campaign 27

# ABOUT THE SOCIETY

## Jeevan Aadhar Society

Jeevan Aadhar society is a non-government, non-profit, non-partisan voluntary society situated in Mahabubabad district, Telangana state, India. We have been working in the field of Natural resources, Education, Health and sanitation, women empowerment, gender discrimination, environmental issues, sustainable development and human rights etc.

## Vision

To effectively add to the social and monetary improvement of the communities in which we work and to be an association that consistently react to the evolving social realities through the advancement and utilization of information, towards development of sustainable society that promote and secures the equality, social justice and Human Rights.

Our vision is additionally set of a community where everybody has access to food security, health, drinking water, education, environmental issue, and promotes the privilege of women and man and child to enjoy life of wellbeing and equivalent opportunity. We aim to expand our effect both straightforwardly on the ground through our work, and in a roundabout way by influencing others.

## Mission

To work towards the promotion of the welfare activities of the both central and State (Telangana) governments and its system for the development of the society, and in pursuance of its vision and guiding principle. The society organize programs to facilitate the development of our societies through social work, research work as well as reaches out to the larger community through extension at local and regional levels.

***"Inspiring and Changing Lives"***

## Objectives

a. Maintaining the Natural Resources and Environment with increased public participations with the available public schemes.

b. Improving the health standards of the people by making them aware about the harmful and contagious diseases.

c. Eradicating age old social practices that are prevailing in the society like child marriages, gender equality etc.

## Our Journey

Our experiences in the last year was somewhat different and difficult, so started thinking deeply on the government programs at the village and town levels. This year we had a great experience and challenges on programs to reach our goals especially with the farmers, school children's and village level labors. Likely to inform that increasing the no of people with Jeevan Aadhar society when conducting the campaigns on the rights of children's and women at the village levels.

In view of making psychologically strong to farmers, children and local bodies, we the board members of Jeevan Aadhar society haven't look back and started supporting them even in difficult periods like Covid-19 lockdown and proud to inform that they stood strong with the help of our members.

# PROJECTS

## Education

### Badi-Bata Program

Special efforts by governmental and non-governmental organizations over the past few years have seen some changes in educational status of the children. Few campaigns were conducted with the help of community women and team members of the villages, our Jeevan other society has recognized non going students to school and briefly explained the future of the students to their parents and made a great interest regarding studies of their child and made to take an oath by co-students they make every student to study in the villages like **Kesamudhram**, **Bayyaram**, **Nillikudur** Mandals. This took place in the third week of June, 2019.

| S.No | Date | Mandal | Village | Participation | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | Children | Teachers | Team | Officers |
| 1 | 14.06.2019 | Nellikudur | Nagaram | 45 | 2 | 1 | 1 |
| 2 | 18.06.2019 | Bayyaram | Bayyaram | 75 | 4 | 2 | 1 |
| 3 | 16.06.2019 | Keshamudram | Inugurthy | 110 | 5 | 2 | 1 |
| **Total** | | **3** | **3** | **230** | **11** | **5** | **3** |







Society members conducting campaign in Bayyaram Village alongside students, teachers and other village officials

## Children Rights

Jeevan Aadhar society has conducted many school meetings by intention of educating children rights, genders, girls health education, pediatric health educations, de-worming, drawbacks of child marriages and convincing and informing regarding child rights to their parents and giving the child's right position in their houses.

The children's rights week programs were held from November 14 to November 21, 2019 and was also attended by a young and dynamic sub inspector 'Mr. Naresh' of China Guduru station.

| S. No. | Mandal | Village | Participate | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | Children | Teacher | People | Team | Officers |
| 1 | Bayyaram | Bayyaram | 185 | 12 | 5 | 1 | 4 |
| 2 | Chinnagudur | Chinnagudur | 94 | 6 | 2 | 3 | 3 |
| 3 | Keshamudram | Inugurthy | 120 | 9 | 4 | 2 | 2 |
| 4 | Nellikudur | Chinna Nagaram | 60 | 3 | 3 | 1 | 1 |
| **Total** | **4** | **4** | **415** | **31** | **14** | **7** | **10** |





బాలల హక్కులనుపరిరక్షించాలి

జీవన ఆధార్ సొసైటీ ప్రతినిధి సక్కుబాయి






Children Rights week celebrated by JAS in the presence of Sarpanch, Headmaster, and teachers and ICDS supervisor

# బాలల హక్కుల రక్షణకు పాటుపడదాం

**నవతెలంగాణ–చిన్నగూడూరు**

బాలల హక్కుల రక్షణకు పాటుపడదామని జీవన్ ఆధార్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు సక్కుబాయ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహంలో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. బాల, బాలికలు పొందే హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విజయ, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

# బాలల హక్కులను పరిరక్షించాలి

**మరిపెడ రూరల్:** బాలల హక్కులను పరిరక్షించుకోవాలని జీవన్ ఆధార్ సోసైటీ బాధ్యులు సక్రుబాయి అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా చిన్నగూడూరు మండలం హైస్కూల్‌లో కేజీబీవీ, ప్రాథమిక, హైస్కూల్ విద్యార్థులకు బాలల హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలల హక్కులకు పెద్దలే భంగం కలిగిస్తున్నారని అన్నారు. రక్షణ కల్పించే వారు భక్షిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కులు బాలలకు ఉన్నప్పటికీ వాటికి రక్షణ కరువైందన్నారు. కుల, మత, ప్రాంత, లింగా వివక్షతతో పాటు, ఆర్థిక అంతరాలతో కోట్లాది మంది బాలలు ఆట, పాటలు, చదువులకు దూరమైపోతుంటే ఇక వారు అభివృద్ధి చెందడం ఎలాగని ప్రశ్నించారు. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురు చూడాకుండా బాలలు తమ హక్కుల సాధనకు తాముగా బాలల దినోత్సవం జరుపుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ నిర్వాహకులు విజయ, ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత: సక్కుబాయి

**చిన్నగూడూరు, నవంబర్15:** బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యతగా గుర్తించాలని జీవన్ ఆధార్ సొసైటీ బాధ్యురాలు సక్కుబాయి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా, ఉన్నత పాఠశాలల్లో జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కుల, మత, ప్రాంత, లింగవివక్ష లేని సమాజ స్థాపన కోసం కృషి చేయాలన్నారు. బాలికలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టేందుకు శిక్షలను కఠినతరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సక్కుబాయి

**నెల్లికుదురు:** బాలల హక్కుల పరిరక్షణకోసం ప్రతీ ఒక్కరు పాటు పడాలని మాధవ సదామీసేవ సంస్థ అధ్యక్షుడు జాన్‌పోడ్ ప్రతాప్, జీవన్ ఆధార్ సోసైటీ బాధ్యులు సాక్రుబాయి అన్నారు. మండలంలోని చిన్న నాగారం గ్రామంలో జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. మండలం లోని ఆలేరు ప్రాథమిక పాఠశాలలో సదా మీసేవ సంస్థ ఆధ్వర్యాన సర్పంచ్ కాలేరు శ్రీవేని శ్రీనివాస్ చేతుల మీదుగా గురువారం పిల్లలకు నోట్ పుస్తకాలు అందించారు.




**చిన్ననాగారంలో జీవన్ ఆధార్ సొసైటీ ర్యాలీ**

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**నెల్లికుదురు,నవంబర్14(ప్రభన్యూస్):** ప్రపంచ బాలల ధినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం మండలం లోని వివిదపాఠశాలల్లో కార్యక్రమాలను నిర్వహించారు. జీవన్ ఆదార్ సొసైటీ ఆద్వర్యంలో చిన్ననాగారం ప్రాధమికోన్నతపాఠశాలలో, మాదవ సదామీసేవాసంస్థ ఆద్వర్యంలో ఆలేరు ప్రాథమిక పాఠశాలలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్బంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసీ మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్దులకు ఆలేరు సర్పంచ్ కాలేరు శ్రీవేణి బహూమతులను ప్రదానోత్సవం చేశారు. సదామీసేవాసంస్త వ్యవస్తాపక అద్యక్షులు జాన్ పోడ్ ప్రతాప్ మాట్లాడుతు రాజ్యాంగబద్ద బాలలహక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాద్యత అన్నారు. జీవన్ ఆధార్ సొసైటీ వ్యవస్తాపక అద్యక్షురాలు సాక్రుభాయి మాట్లాడుతు బాలల హక్కులకు బంగం కల్గించవద్దాన్నారు. ఈకార్యక్రమంలో ఆయా సొసైటీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్దులు, తదితరులు పాల్గొన్నారు.



**బహూమతులు ప్రధానం చేస్తున్న సర్పంచ్ శ్రీవేణి**

## International Literacy Day Campaign

With the help of village sarpanches, women communities and local bodies, our Jeevan Aadhar society has conducted campaigns on $8^{th}$ Sept for encouraging the new types of digital studies to the children in view of International literacy day campaign with the theme "literacy teaching and learning in the covid-19 crisis and beyond".

## Women Empowerment

## Campaign on Violence against women

Jeevan Aadhar society has conducted campaigns from November 25th to December 10th in various villages and zones at village women's conferences for awareness to women, children, young girls, and housewives regarding violence against women's, teenage girls, posh dressing of girls, eve teasing, how to manage menstrual cycle for young girls, etc. like Side effects, diseases and problems to the housewife from chronic gudumba drinkers, etc. Mr. Naresh, (SI-Chinnagudur), Nellikudur – MPDO, MEO, Head Constable, Headmaster, KGPS Special officer were duly present during the campaign.

| District | Zone | Village | Children | Teacher | Officials | Team |
|---|---|---|---|---|---|---|
| Mahabubabad | Bayyaram | Bayyaram | 100 | 8 | 2 | 2 |
| Mahabubabad | Nellikudur | Nellikudur | 130 | 10 | 3 | 3 |
| Mahabubabad | Keshamudram | Inugurthy | 60 | 5 | 1 | 1 |
| Mahabubabad | Chinnagudur | Chinnagudur | 80 | 6 | 1 | 2 |
| **Total** | **4** | **4** | **370** | **29** | **7** | **8** |



Bayyaram School Headmaster delivering speech

• **బయ్యారం :** జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో హింసా వ్యతిరేక వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు సక్రు బాయి మాట్లాడారు. ఈనెల 25 నుంచి డిసెంబర్ 10 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ హింసా వ్యతిరేక వారోత్సవాలు చేపడుతామని తెలిపారు. సమాజంలో జరుగుతున్న మానసిక, శారీరక, లైంగిక హింసలపై వివరించారు. ఎంపీడీఓ వెంకటపతిరాజు, సర్పంచ్ కోటయ్య, ఉప సర్పంచ్ కవిత ఉన్నారు.

• **చిన్నగూడూరు :** హింస రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎస్సై నరేష్, జీవనాధార సొసైటీ జిల్లా అధ్యక్షురాలు సక్రు బాయ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో హింసా వ్యతిరేక పక్షోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. హింస వల్ల జరిగే అనర్థాలపై విద్యార్థులకు వివరించారు.




Mr. Naresh, (SI-Chinnagudur) highlighting upon the issues of abuse against women




Jeevan Aadhar Society gathering with KGBV Girls High school

## హింసా రహిత సమాజానికి నడుం బిగించాలి

చిన్నగూడూర్ నవంబర్ **28** ప్రభాతవార్త సమాజంలో హింసా రహిత నిర్మాణం కోసం పాటుపడాలని చిన్నగూడూర్ ఎస్సై నరేష్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో హింసా వ్యతిరేక పక్షోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో హింసా అణచివేతకు సాధనంగా మారిందని అన్నారు. స్త్రీలు, బాలికలపై జరుగుతున్న హింసకు శారీరక, మానసిక ఒత్తిళ్లు కూడా తోడవుతున్నాయని అన్నారు. వ్యవస్థలో వర్ణ, లింగ, అసమానతలను రూపు మాపడానికి నేటి యువత కృషి చేయాలన్నారు. సమాజంలో పురుషాధిక్యత హింసకు కారణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వో ఉషారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హింస రహిత సమాజాన్ని స్థాపిద్దాం



**బిబిఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**

నెల్లికుదురు నవంబర్ 27 న్యూస్‌బీమనిషిగా మనుషుల పట్ల,జంతువుల పట్ల, ప్రేమ! ఆదరణ, కరుణ,ఆప్యాయతలతో ఉంటూ రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జీవనఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో వ్యతిరేక పక్షోత్సవాలు బుధవారం సంబంధిత సొసైటీ అధ్యక్షురాలు సక్రుబాయి అధ్యక్షతన నిర్వహించారు.

దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో హింసనుకొన్ని వర్గాల వారు ఇప్పటికీ ఆచరించడం దురద ృష్టకరమన్నారు. సాక్రు బాయి మాట్లాడుతూ హింసకు వ్యక్తిగత విషయాలు మాత్రమే కారణంకాకుండా మానసిక ఒత్తిడి లు బాధ్యతలు మూలాలై ఉండవచ్చన్నారు.అసమానతలు అశాంతి,లింగ వర్ణ భేదాలు పురుషాధిక్యత తొలగిననాడు ప్రశాంతత నెలకొంటుందని అందుకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలన్నారు. సంబంధిత పక్షోత్సవాల ఈ నెల 25 నుంచి డిసెంబర్ 10 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎం ఈ ఓ రాము,కానిస్టేబుల్ కిషన్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హింస రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి

**నెల్లికుదురు:** హింసరహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఎంపీడీఓ బి.వేణుగోపాల్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో బాలికలు, స్త్రీల హింస వ్యతిరేక పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ బాలికలు, స్త్రీలపై జరుగుతున్న హింసకు వ్యక్తిగత కారణం కాదని, మానసిక ఒత్తిడే మూలమన్నారు. వ్యవస్థలో దాగిఉన్న వర్ణ, వర్గ, లింగ అసమానతలు, సాంఘీక అసమానతలే స్త్రీల అనగదొక్క బడుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ గుగులోతు రాము, కానిస్టేబుల్ కిషన్‌రావు, ఉపాధ్యాయునిలు ధనలక్ష్మి, పద్మావతి, సోమిరెడ్డి, సాక్రుబాయి విద్యార్థినులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి**

## International Women’s Day

In addition to violence against women campaign, Jeevan Aadhar society also conducted international women's day campaign at Medak district.

This year Jeevan Aadhar society has conducted campaigns regarding genders, social restrictions and the new amendment laws regarding public and police relationships, explained to the common peoples, and children. The theme for International Women’s Day 2019 is **“Think equal, build smart, innovate for change”.** The society has made efforts in working in line with the theme which focused on innovative ways in which we can advance gender equality and the empowerment of women, particularly in the areas of social protection systems, access to public services and sustainable infrastructure.

| S. No. | District | Mandal | Village | Participate | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | Children | Teacher | Elected Members | Team | Officers |
| 1 | Medak | Papannapet | Yousefpet | 135 | 6 | 4 | 2 | 2 |
| **Total** | | | | **135** | **6** | **4** | **2** | **2** |



MEO, Papannapet delivering speech on the occasion of International Women's Day



Felicitation of Lady Workers and Teachers in Schools



**యూసఫ్‌పేట (పాపన్నపేట) న్యూస్‌టుడే:** ఆత్మవిశ్వాసమే అతివలకు ఆభరణమని, ఎలాంటి పరిస్థితిలోనైనా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని జడ్పీటీసీ సభ్యురాలు గడీల షర్మిల అన్నారు. మండల పరిధి యూసఫ్‌పేట ఉన్నత పాఠశాలలో శనివారం జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు హాజరై మాట్లాడారు. జీవన్ ఆధార్ సొసైటీ అధ్యక్షురాలు సక్రూబాయి, మండల విద్యాధికారి మోహన్‌రాజ్, ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు, సర్పంచి దాసయ్య, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి, సొసైటీ కార్యదర్శి జ్యోతి, శేషు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే:** చిన్నశంకరంపేట

**ఖాజీపల్లిలో ఉపాధ్యాయినులకు సన్మానం**

షర్మిలను సన్మానిస్తున్న సొసైటీ అధ్యక్షురాలు సక్రూబాయి తదితరులు

# మహిళాలోకం దూసుకెళ్లాలె



జడ్పీ చైర్‌పర్సన్ హేమలత ను సన్మానిస్తున్న మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు



సభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ షర్మిల

- ప్రోత్సాహకాలు వినియోగించుకోవాలె
- సూచించిన పలువురు నేతలు

**మనోహరాబాద్, వెలుగు:** మహిళలు అన్ని రంగాల్లో ఒక శక్తి లాగా ఎదగాలని జడ్పీ చైర్ పర్సన్ హేమలత అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలని తెలిపారు. చేసే పనుల్లో పురుషులకు ఏమాత్రం తగ్గకుండా మహిళలు పనులు చేస్తున్నారని, దేశ రక్షణ విభాగంలో మహిళలు సేవలు చేసేందుకు పోటీ పడుతున్నారని తెలిపారు. శనివారం జడ్పీ చైర్‌పర్సన్ హేమలత కు మహిళా ప్రజాప్రతినిధులకు అధికారులు సన్మానం చేశారు.

**చేగుంట, వెలుగు :** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను అరికట్టాలని, సృష్టికి మూలం మహిళ అని మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ హేమలతా శేఖర్ గౌడ్ అన్నారు. శనివారం శుభమస్తు ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె హాజరై మాట్లాడారు.

**మెదక్ టౌన్, వెలుగు :** ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని మెదక్ 7వ వార్డు కౌన్సిలర్ షంసున్నిసా బేగం అన్నారు. శనివారం వార్డులోని రాంనగర్, కువత్ ఇస్లాంలో మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ జయశ్రీ, వార్డు మహిళలు వేదవతి, పార్వతి, రేణుక, టీచర్లు లక్ష్మీ, నస్రీన్ బేగం, సాహెరా బేగం, సాబెరా బేగం, నుస్రత్ బేగం పాల్గొన్నారు.

**పాపన్నపేట, వెలుగు:** మహిళలకు సమాన హక్కులున్నా నేటికి వాటిని నెరవేర్చుకోవడం కోసం పోరాటం తప్పుతలేదని పాపన్నపేట జడ్పీటీసీ గడీల షర్మిల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. యూసుఫ్‌పేట గ్రామంలో మహిళాదినోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో అన్నింటా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వాలు మహిళలకు ఎన్నో రకాల ప్రోత్సాహకాలు అందజేస్తున్నాయని వాటిని వినియోగించుకోవాలని ఆమె కోరారు. విద్య, వైద్య, క్రీడా రంగాలలో ఎందరో నారిమణులు తమ ప్రతిభను చూపి దేశానికే వన్నె తెచ్చారన్నారు. జీవన్ ఆధార్ సొసైటీ అధ్యక్షురాలు సక్కుభాయ్ మాట్లాడుతూ.. పోరాటాలతో సాధించుకున్న హక్కులను సద్వినియోగ పరుచుకోడానికి మహిళాలోకం ముందుకు రావాలన్నారు. మెదక్ జిల్లా జర్నలిస్ట్ యూనియన్ దాడుల వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలను విడనాడకుండా నేటి తరం మహిళలు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు. సమావేశంలో ఎంఈవో మోహన్ రాజు, స్కూల్ హెచ్ఎం నర్సింలు, సర్పంచ్ దాసయ్య , ఎంపీటీసీ జ్యోతి , జీవన్ ఆధార్ సొసైటీ కార్యదర్శి గడీల జ్యోతి శేషశయన రెడ్డి పాల్గొన్నారు.

**రేగోడ్, వెలుగు:** మహిళా దినోత్సవ వేడుకలను పీఆర్టీయూ ఆధ్వర్యంలో రేగోడ్ జడ్పీ హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లకు ఆట పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తర్వాత మండలంలో విద్యాశాఖలో సేవలందిస్తున్న

**పెద్దశంకరంపేట, వెలుగు:** ఎస్టీయూ టీచర్ యూనియన్ ఆధ్వర్యం లో శనివారం పెద్ద శంకరంపేట లో మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సన్మానం చేశారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన పలువురు మహిళలకు ఎస్టీయూ టీచర్ సంఘం తరఫున సన్మానించారు. కార్యక్రమం లో ఎంఈఓ పోచయ్య, మెదక్ జిల్లా ఎస్‌టీయూ శాఖ ప్రధాన కార్యదర్శి బొడ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేట, వెలుగు:** మండలంలోని మోడల్ స్కూల్, ప్రైమరీ స్కూల్ చందంపేట్, యూపీఎస్ ఖాజాపూర్, పలు స్కూళ్లలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఎంఈఓ మోహన్ రాజ్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. సీనియర్ ఉపాధ్యాయురాలు జడ్పీహెచ్ఎస్ మదూర్ హెచ్ఎం వరలక్ష్మిని, పలువురిని సన్మానించారు.

**శివ్వంపేట, వెలుగు:** మండలంలోని చండి గ్రామ పరిధిలో ఉన్న ఫంక్షన్ హాల్ లో శనివారం టీచర్లకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలిచిన వారికి డాక్టర్ నర్సింహారెడ్డి మాధవీలత, ఎంఈఓ బుచ్చ నాయక్ ఆధ్వర్యంలో ప్రైజులు అందజేశారు. కస్తూర్బాగాంధీ బాలికల స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల కు నెలక్రితం స్టేట్ బెస్ట్ అవార్డు రావడంతో మాధవీ లత సన్మానించారు.

# మహిళా సాధికారత దిశగా పాటు పడాలి

## జడ్పీటీసీ షర్మిలారెడ్డి

పాపన్నపేట (నినాదం న్యూస్): ఆదివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవన్ ఆధార్ సొసైటీ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో శనివారంనాడు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మహిళా సాధికారత అనే అంశంపై నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విచ్చేసిన జడ్పీ టీసి గడిల షర్మిలారెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, మహిళలే సృష్టికి మూలం అని పేర్కొన్నారు. అనంతరం సొసైటీ సభ్యులు మానవాళి మనుగడలో మహిళల



పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మోహన్ రాజు, సర్పంచ్ దాసయ్య, ఎంపిటీసి, సొసైటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఎక్కడ గౌరవించడం బడితే అక్కడ సుఖశాంతులు నెలకొంటాయి

పాప్న పేట, మార్చి7 ప్రభాతవార్త: మహిళలు ఎక్కడైతే గౌరవిచబడతారో అక్కడే సుఖశాంతులు నెలకొంటాయని పాపన్నపేట మండల విద్యాధికారి మోహన్‌రాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని యూసుఫ్‌పేట గ్రామంలో జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాది నోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాపన్నపేట ఎంపీపీ చందనారెడ్డి, జడ్పీటీసీ షర్మిలారెడ్డిలు పాల్గొని మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళ్లాలని చట్టం చేసి మరి మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిన వాటిని వినియోగించడానికి పోరాటం చేయాల్సి రావడం భాదాకారం అన్నారు. మారిన కాలానికి అనుగుణంగా సమాజంలో అన్నింటా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వాలు ఎనో న రకాల ప్రోతా సహకాలు మహిళలకు అందజేసు తున్నాయని, వాటిని వినియోగించుకోవాని వారు కోరారు. వివేగంగా అభివృద్ధి సాంకేతికంగా జరుగుతున్న సమాజంలో నేటికి స్త్రీ పట్ల వివిక్ష కొనసాగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా జర్నలిస్టు యూనియన్ దాడుల వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రాదాయాలు విడనాడకుండా నేటి తరం మహిళలు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యయులు నర్సి ంలు, సర్పంచి, ఎంపీటీసీ నీరుడి జ్యోతి, జీవన్ ఆధార్ సొసైటీ కార్యదర్శి గడీల జ్యోతి శేషశాయనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# Health

## World Food Day

Jeevan Aadhar society has conducted meetings in BRM village on the occasion of world food day with girls and women's in view of explaining the anemia diseases, nutritional diseases, generalized weakness diseases, hormonal diseases.

Also, to explain how to cultivate the resources useful to our body in the agricultural lands and use the resources to be healthy and wealthy.

| S. No. | District | Mandal | Village | Participate | | |
|---|---|---|---|---|---|---|
| | | | | Women's | Youth | Team |
| 1 | Mahabubabad | Bayyaram | Venkatarampuram | 46 | 4 | 2 |
| **Total** | | | | **46** | **4** | **2** |



ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం

జీవన్ ఆధార్ సోసైటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని వెంకట్రాంపురం, బయ్యారం గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జీవన్ ఆధార్ సోసైటీ జిల్లా అధ్యక్షురాలు సక్రూ బాయి మాట్లాడుతూ.... మనిషి ప్రాథమిక అవసరాల్లో అతిముఖ్యమైనది ఆహారమని అన్నారు. రుచులు, రకాల్ని పక్కనపెడితె తిండిలేనిదే మనుగడ అనేది ఉండదని అన్నారు. ఆహారలేమితో అనేక రకాల జబ్బులు తప్పవని తెలిపారు. ఐరాస ఆహార వ్యవసాయక సంస్థ(ఎఫ్ఎఓ) వ్యవస్థాపక దినమైన 1945 అక్టోబర్ 16 వ తేదీని ప్రతి యేటా ప్రపంచ ఆహార దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## HIV/AIDS Campaign

Understanding the ongoing situation and raising of HIV cases in India conducted multiple campaigns.

Health: Regarding health if a person is healthy doesn't mean he's only physically or mentally healthy but also socially he must also be healthy so in view of spiritual affairs social roles and responsibilities present on a girl directly or indirectly Jeevan Aadhar society has conducted many campaigns on young girls and women regarding rapes, sexual assaults.

And how the HIV or AIDS is going to spread or how to be safe from HIV or AIDS and to confirm that the person has an aids/ HIV and what are the precautions and treatments regarding AIDS and HIV.



Jeevan Aadhar society organized health camp by Dr. Gowtham Pawar at Choppadandi School, Karimnagar District

## Breastfeeding week campaign

Combining with ICDS jointly Jeevan Aadhar society has conducted camps in five villages and explained availability of vitamins minerals and fats in breastfeeding and how to give breastfeeding for a mother also so how breastfeeding is better than cover buffalo milk feeding in view of diseases occurring now a days in cow or buffalo milk.



**పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం**

బయ్యారం, అక్టోబర్ 16 : పోషక విలువలతో కూడిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని జీవన్ ఆధార్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సక్రుబాయి అన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకట్రాంపురంలో పోషకాహారం వల్ల కలిగే ప్రయోజనాలపై స్థానిక అంగన్‌వాడీ సెంటర్‌లో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సక్రుబాయి మాట్లాడారు. మారుతున్న వాతవరణ పరిస్థితుల కారణంగా ఆహార పదార్థాల్లో కల్తీ చోటు చేసుకుంటుందని తెలిపారు. జాగ్రత్తలువహిస్తే కల్తీ బారీన పడకుండా నాణ్యమైన ఆహారం తీసుకోవచ్చని అన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగుల మీరా తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సక్రుబాయి




JAS President, Sakru Bai giving speech at Anganwadi center, Bayyaram, Mahabubabad District on breastfeeding

# Poverty and Unemployment

Jeevan Aadhar Society has volunteered to create awareness among the people of Keshamudram, Nellikudur villages about the importance of Education and there by erasing poverty and unemployment.

## ఆర్థిక అక్ష్యరాస్యతతో పేదల అభివృద్ధి

**కేసముద్రం రూరల్ :** ఆర్థిక అక్ష్యరాస్యతతో పేదల్లో అభివృద్ధి జరుగుతుందని జీవన్ ఆధార్ సొసైటీ అధ్యక్షురాలు సక్కుబాయి అన్నారు. ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని పరస్కరించుకుని గురువారం మండలంలోని గాంధీనగర్ జీపీ పరిధి వెంక్యాతండాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పేదల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి వారిని ఆర్థిక అభివృద్ధివైపుగా మలచాలని కోరారు. తమ సంస్థ ద్వారా త్వరలో పేదరిక నిర్మూలన కోసం ఆర్థిక అక్షరాస్యత, చదువు, సమాజంలో మెలిగే విధానాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.



వెంక్యాతండాలో మాట్లాడుతున్న సక్కుబాయి

## ప్రాచీన వ్యవసాయోత్పత్తులపై అవగాహన

**నెల్లికుదురు,అక్టోబర్20(ప్రభన్యూస్) :** జీవన్ ఆదార్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నముప్పారం గ్రామ రైతులకు ఆదివారం ప్రాచీన వ్యవసాయోత్పత్తులపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సొసైటిఅధ్యక్షురాలు సాక్రూభాయి మాట్లాడుతు అదికంగా రసాయన ఎరువులు,పురుగు,క్రిమి సంహారక మందులను వాడుతు సాగుచేస్తున్న టువంటి ప్రస్తుత వ్యవసాయ పద్దతుల వలన ప్రజారోగ్యం పాడైపోతుందని అన్నారు.. రైతులు వాణిజ్య పంటల మోజులోపడి ప్రాచీన పంటలైన చిరుదాన్యాల సాగును మరిచినారని అన్నారు సజ్జలు, కొర్రలు,సమలు,అవిశేషాలు వంటి చిరు దాన్యా లతో అరోగ్యం ఎంతోబాగుంటుదని అన్నా రు. వీటి సా గుపై రైతులు ద్రుష్టి సారించాలని తెలిపారు.

# నిరాక్షరాస్యత వలనే పేదరికం

**- జీవన ఆధార్ సోసైటీ అధ్యక్షురాలు సాకృభాయి**

**కేసముద్రం, అక్టోబర్ 17 (ప్రభన్యూస్) :** గ్రామాలలో నిరక్షరాస్యత వలనే చాలా మంది పేదరికంలో మగ్గుతున్నారని జీవన ఆధార్ సోసైటీ అధ్యక్షురాలు సాకృభాయి అన్నారు. గురువారం ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంక్యాతండా గ్రామంలో గిరిజనులకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలకు పేదలకు సమాజంలో సముచిత స్థానం లేనందున ఆత్మనూన్యత భావంతో బతుకుతున్నారని అన్నారు. ఇప్పటి తరం నుంచైన అక్షరాస్యత పెంపొందించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పేదలకు సమాజంలో గౌరవంతో పాటు జీవన విధాన సరళిని తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తండ ప్రజలు, సోసైటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'పేదరికంగా పుట్టడం శాపం కాదు'

**కేసముద్రం:** పేదరికంగా పుట్టడం శాపం కాదని, చివరిదాక పేదరికం అనుభవించడమే పాపమని జీవన్ ఆధార్ సొసైటీ సంస్థ అధ్యక్షురాలు సాక్రుబాయి అన్నారు. ప్రపంచ పేదరిక నిర్మూలన సందర్భంగా గురువారం మండలంలోని వెంక్యాతండా గ్రామంలో జీవన్ ఆదార్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పుట్టుకలో ఎలాంటి తేడాలు లేవని, పేదవాడైన, ధనికుడైన పుట్టేది తల్లికడుపులోనే అన్నారు. గ్రామాల్లో ఉపాధి లేకపోవడం, నిరక్షరాస్యత వల్లే ఇంకా పేదరికంలో మగ్గుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.




**సమావేశంలో మాట్లాడుతున్న సాక్రుబాయి**




Jeevan Aadhar Society was awarded with Best NGO by National Banjara Ratna Swaminayak Body. Lakshaman Kumar, Kerala I.G, (IPS), Tarachand BSNL Finance (IAS) were present.

# Natural Resources and Asset Building

## World Environment Day

Jeevan Aadhar Society has conducted campaigns regarding planting trees, cleaning roads, drainage cleaning and washing hands and also explain the safe water drinking to all the villagers on June 5th, world environmental day.




Plantation of Saplings on the occasion of World Environment Day




Plantation of Saplings on the occasion of World Environment Day

## Haritha Haram Program

Jeevan Aadhar Society actively took part in the Haritha Haram Program initiated by the Government of Telangana. It began in the month of June, 2019 and went on until October 2019.

The role of JAS was to purchase, plant various saplings like Coconut, Guava, Mango, Tulasi, Osari, Allaneredu, Chamanti, Rose, Karepaku, Vepa etc.) in many villages of Mahabubabad, Karimnagar and Medak districts.

| **Serial number** | **District Name** | Mandal | **Number of villages** | **Plants planted** |
|---|---|---|---|---|
| 1 | Mahabubabad | Bayyaram | 6 | 4600 |
| 2 | Mahabubabad | Inugurthi | 13 | 5980 |
| 3 | Mahabubabad | Nellikuduru | 5 | 3564 |
| 4 | Mahabubabad | Chinnagudur | 3 | 2980 |
| 5 | Medak | Papannapet | 4 | 2689 |
| 6 | Karimnagar | Choppadandi | 1 | 1435 |
| **Total** | **3** | **6** | **32** | **21248** |



Jeevan Aadhar Society planting trees at ZPSS School, Inugurthy, Keshamudram in the presence of MRO Suresh, MPTC - Sarpanch, Teachers, Raythu Market committee chairman




మాట్లాడుతున్న జీవన్‌ఆధార్‌సోసైటీ అధ్యక్షురాలు సక్కుబాయి

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

● జీవన్‌ఆధార్ సొసైటీ అధ్యక్షురాలు సక్కుబాయి

**మహబూబాబాద్ అగ్రికల్చర్, జూన్ 19:** సహజ వనరులు, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని జీవన్ ఆధార్ సోసైటీ జిల్లా అధ్యక్షురాలు సక్కుబాయి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇనుగుర్తి, అయ్యగారిపల్లి, నెల్లికుదురు మండలం చిన్ననాగారం గ్రామాల్లో జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అవగాహన సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీ సంపద అంతరించిపోతుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. హరితహారంలో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలునాటి వాటిని సంరక్షించాలని సూచించారు. నీటిని పొదుపుగా వాడుకోవడంతోపాటు చిరుధాన్యాలను రైతులు పండించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆసంఘం కార్యదర్శి జీవన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## సహజ వనరులపై అవగాహన

**మహబూబాబాద్ రూరల్:** మండలంలోని అయ్యగారిపల్లి, లాలుతండా, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో శనివారం జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో సహజ వనరులు కాపాడుకోవడంపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా జీవన్ ఆధార్ సొసైటీ అధ్యక్షురాలు సాక్రుబాయి, కార్యదర్శి జీవన్ మాట్లాడుతూ సహజ వనరులైన నీటిని పొదుపుగా వాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని సూచించారు. అదేవిధంగా సిరిధాన్యాలను పంచడంపై అవగాహన కల్పించారు.




**ఇనుగుర్తి(కెసముద్రం), న్యూస్‌టుడే:** ఇనుగుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జీవన్ ఆధార్ సోసైటీ బాధ్యులు సాక్రూబాయి మంగళవారం మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. సర్పంచి రామ్మూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు రజిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లా




కేసముద్రం రూరల్ : లాలుతండా జీపీ పరిధిలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ రామన్న



ఇనుగుర్తి స్కూల్‌లో మొక్క నాటుతున్న సొసైటీ సభ్యులు

## హరితహారంపై ప్రచారం

**కేసముద్రం రూరల్, జూలై 30 :** జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో హరితహారంపై మండలంలోని ఇనుగుర్తి గ్రామంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లను పెంచడం ద్వారా జీవకోటికి ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. అనంతరం జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధి సక్కుబాయి, సర్పంచ్ దార్ల రాంమ్మూర్తి, ఉప సర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్, హెచ్ఎం బాబు, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



మహబూబాబాద్: మొక్క నాటుతున్న ప్రిన్సిపాల్ మధు, విద్యార్థులు

శ్రీచైతన్య టెక్నో పాఠశాల ప్రిన్సిపాల్ మధు




కేసముద్రం: ఇనుగుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మహబూబాబాద్:** ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని శ్రీచైతన్య టెక్నో పాఠశాల ప్రిన్సిపాల్ డి.మధు అన్నారు. పాఠశాలలో మంగళవారం గ్రీన్‌డే, స్మార్ట్ లీవింగ్‌డే, పాఠశాల విద్యార్థి మూలగుండ్ల వర్షిత్‌కుమార్ జన్మదినం సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా మధు మాట్లాడుతూ మొక్కలు నాటకపోతే భవిష్యత్ తరాలకు ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వర్షిత్‌కుమార్ తల్లిదండ్రులు మూలగుండ్ల వంశీ,సంధ్యారాణి, విషిత, పాఠశాల పీఈటీ శరత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో..**

**కేసముద్రం:** జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని ఇనుగుర్తి గ్రామంలో మంగళవారం హరితహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ మొక్కలునాటి, పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ నినాదాలు చేస్తూ, గ్రామంలోని పలువీధుల్లో ర్యాలీ చేపట్టారు. అనంతరం పలుచోట్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, జీవన్‌ఆధార్‌సొసైటీ ప్రతినిధి సక్రుబాయి, ఎంపీటీసీ పింగిలి రజిత, కార్యదర్శి ఆలేటిశ్రీనివాస్, ఉపసర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాటిన మొక్కలను సంరక్షించుకోవాలి



కేసముద్రం: తాళ్లపూసపల్లిలో మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రావుల విజిత, రవిచందర్‌రెడ్డి



బయ్యారం: మొక్క నాటుతున్న డీపీఓ రంగాచారి



నెల్లికుదురు: మొక్క నాటుతున్న విద్యార్థులు

- ఎంపీపీ ఓలం చంద్రమోహన్

**కేసముద్రం:** ప్రతిఒక్కరూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని ఎంపీపీ ఓలం చంద్రమోహన్ అన్నారు. బుధవారం మండలంలోని పెనుగొండ గ్రామంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాతావరణంలో కాలుష్యాన్ని నిర్మూలించడానికి, సకాలంలో వర్షాలు కురవడానికి ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాచర్ల నిర్మల, మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల రమేష్, ఎంపీడీవో నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ వెంకన్న, ఏఓ వెంకన్న, ఏపీఎం రాజేర్, నల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**పీహెచ్‌సీలో..**

మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో బుధవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉప్పరపల్లికి చెందిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అప్పన్న ఈ మొక్కలను అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఈశ్వరీ, కల్యాణి, జయమ్మ పాల్గొన్నారు.

**తాళ్లపూసపల్లిలో..**

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో బుధవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రావుల విజిత, రవిచందర్‌రెడ్డి చేతుల మీదుగా మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రమేష్, ఆర్‌ఐ బషీర్, కార్యదర్శి ఇమామ్, వెంకన్న ఉన్నారు.

**గూడూరులో..**

**గూడూరు:** గ్రామాల్లోని ప్రతి ఇళ్లు పచ్చదనంతో కనిపించాలని ఎంపీపీ బానోతు సుజాత అన్నారు. ఎంపీపీ స్వంత గ్రామం మండలంలోని బొల్లెపల్లిలో బుధవారం హరితహారంలో భాగంగా ప్రతీ ఇంటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ హరితహారంలో భాగస్వామ్యమై మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకుడు బానోతు మోతీలాల్, చారి, బాలయ్య ఉన్నారు.

**ఈత మొక్కలు నాటిన గౌడ కులస్తులు..**

మండలంలోని భూపతిపేట, వెంగంపేట గ్రామ పంచాయతీల పరిధిలోని గౌడ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం హరితహారంలో భాగంగా చెరువు కట్టలపై ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు, సుధాకర్‌ల సహకారంతో 2 వేల ఈత మొక్కలు నాటారు. గౌడ సంఘం పెద్దలు బొమ్మగాని దుర్గయ్యగౌడ్, గంధం వెంకన్నగౌడ్, ముంజాల వీరస్వామిగౌడ్, నవీన్, క్రాంతిగౌడ్ పాల్గొన్నారు.

**బయ్యారంలో..**

**బయ్యారం:** మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. బయ్యారం పంచాయతీ పరిధిలో జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో డీపీఓ రంగాచారి, ఎంపీడీఓ వెంకటపతిరాజు, సర్పంచ్ కోటమ్మ, మొక్కలు నాటారు. కస్తూరినగర్‌లో నూతన ఎంపీపీ చేపూరి మౌనిక, సర్పంచ్ కుమారి మురళీకృష్ణ, ఉపసర్పంచ్ మోహన్, బాల్యాతండాలో సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ జ్యోతితో పాటు పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, కిశోర్, రాము, ఈజీఎస్ ఏపీఓ మధు తదితరులు ఉన్నారు.

**పాఠశాల ప్రాయం నుంచే మొక్కలు నాటాలి..**

**నెల్లికుదురు:** ప్రతి విద్యార్థి పాఠశాల ప్రాయం నుంచే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఆనంద్ అన్నారు. మండలంలోని రాజులకొత్తపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బుధవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఐదు మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయాకర్, ఇమామ్, బిక్షపతి, శంకర్, నరేష్ ఉన్నారు.

**హరితహారం అందరి బాధ్యత..**

**మహబూబాబాద్ రూరల్:** హరితహారం అందరి బాధ్యత అని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీఓ బండి గోవిందరావు అన్నారు. మహబూబాబాద్ మండలంలోని లక్ష్మీపురం (బి) గ్రామంలో బుధవారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎండీ.షఫీయుద్దీన్, ఈఓపీఆర్‌డీ బి.హరిప్రసాద్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఎస్.భిక్షపతి, పంచాయితీ కార్యదర్శులు రమేష్, సురేష్, భూక్యా సురేందర్, ఎండీ.అక్బర్, ఫీల్డ్ అసిస్టెంట్ తుర్క సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు.



కేసముద్రం టౌన్ : మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు




కేసముద్రం రూరల్ : లాలుతండా జీపీ పరిధిలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ రామన్న



గూడూరు : మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మోహన్

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### ఎంపీపీ ఓలం చంద్రమోహన్

కేసముద్రంటౌన్, జూలై 29 : ప్రతీ వ్యక్తి మొక్కను నాటి పోషించాలని ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమని, చెట్లు లేకుంటే వర్షాలు పడక జీవన విధానం ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. ఖాళీ స్థలాలు, పొలం గట్లు, ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా మొక్కలు అందించడంతో పాటు, ఏడాది పాటు ఒక్క మొక్కకు నెలకు రూ.5 చెల్లిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీరామోజ్ మహేశ్వరాచారి, మాదారపు సత్యనారాయణ, కందాల కృష్ణమూర్తి, ఎస్సై సతీష్, భట్టు శ్రీను, సంకు శ్రీనివాస్‌రెడ్డి, దామకొండ ప్రవీణ్‌కుమార్, ఎల్లబోయిన సారయ్య, సట్ల వెంకన్న, నజీర్, ఏర్పుల యాకయ్య, మంచాల కుమారస్వామి ఉన్నారు.

### జీవన్ సొసైటీ ఆధ్వర్యంలో లాలుతండాలో..

కేసముద్రం రూరల్ : మండలంలోని లాలూతండా జీపీ పరిధిలో జీవన్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన హరితహారంలో సర్పంచ్ రామన్న పాల్గొని ప్రారంభించారు. సోమవారం వీరారెడ్డిపల్లి, రాముతండాల్లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధి సక్కుబాయి, వార్డు సభ్యులు కల్పన, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలను సంరక్షించాలి..

గార్ల రూరల్(డోర్నకల్) : మొక్కలు నాటడమే కాదు.. వాటిని సంరక్షించే బాధ్యత ప్రజలు తీసుకోవాలని డోర్నకల్ జెడ్పీటీసీ కమలరామనాథం అన్నారు. సోమవారం మండలంలోని అందనాలపాడు గ్రామ పంచాయతీలో మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో సర్పంచ్ బాధ్యత తీసుకుని గ్రామాలను హరితవనంగా తీర్చిద్దిదాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అందనాలపాడు సర్పంచ్ అంగోత్ మోహన్, ఎంపీటీసీ నీలం రమేశ్, మాజీ ఉప సర్పంచ్ కనిసీటి మోహన్ రావు, కార్యదర్శి బానోత్ హరి, హరిరామ్, మాజీ సర్పంచ్ పులుగు అప్పారావు, నాగేశ్వరావు, మిరియాల నాగేశ్వరావు, వాకుండోత్ హరి, బాబు, అంగోత్ నారాయణ, అమర్ సింగ్, సురేశ్, హరీశ్ పాల్గొన్నారు.



గార్ల రూరల్ : మొక్కలు పంపిణీ చేస్తున్న డోర్నకల్ జెడ్పీటీసీ కమల రామనాథం

గోవిందాపురం, అప్పరాజుపల్లి గ్రామాల సర్పంచ్‌లు మూడ్ మోహన్, మాధవపెద్ది విజయశ్రీ అన్నారు. హరితహారంలో భాగంగా సోమవారం ఆయా గ్రామాల్లో మొక్కలు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. అడవులు అంతరించి పర్యావరణం దెబ్బతిని వర్షాలు కురియడంలేదని, ఎండల తీవ్రత పెరిగిందని దీనికి విరుగుడుగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

### మానవ మనుగడకు మొక్కలే ఆధారం

కురవి : మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని కురవి జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్రాతిమడుగు విలేజ్‌లో సోమవారం జరిగిన హరితహారం కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రజలంతా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సంధ్య, వార్డు సభ్యులు, రాంబాబు, రాజు, ఈరమ్మ, వసంత, రైతుకమిటీ కన్వీనర్ బస్వ శ్రీనివాస్, మల్లేష్, రంజాన్, నాగేశ్వర్‌రావు, ఎఫ్‌ఏ నరేశ్ పాల్గొన్నారు. మండల కేంద్రంలో హరితహారం కార్యక్రమాన్ని సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు ప్రారంభించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాబోయే తరానికి స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే హరితహారంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్నం భాస్కర్,



కురవి: మొక్కలు నాటుతున్న సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు



నల్లెల్లలో మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

నల్లెల్ల గ్రామంలో సర్పంచ్ ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి ఇంటింటికీ మొక్కలు నాటారు. వాటిని రక్షించే బాధ్యత ఇంటి యజమానిపై ఉంటుందన్నా రు. మొక్కలు పెంచిన వారికి

## Jal Shakthi Program

Jeevan Aadhar Society on the request of Jal Shakti Division has taken part in the Jal Shakti Program in association with DRDA, NREGA, Ground water department, Mahabubabad along side the team of Delhi to work in other mandals that are not part of actual program. The program happened between August 6-8, 2019. The Madapar village, Kuravi Mandal also got special attention by Jeevan Aadhar Society and other associated members.



భూగర్భ జలాల పెంపు అందరి బాధ్యత

మండలంలో కేంద్ర బృందం పర్యటన

హైబ్రిడ్ రేగి, మామిడి తోటల పరిశీలన

మండల అధికారులకు భూగర్భ జలాల పెంపుపై సలహాలు, సూచనలు ఇస్తున్న కేంద్ర బృందం



భూగర్భజలాల వృద్ధికి కృషి

కేంద్ర బృందం సభ్యుడు జెనా

పెద్దనాగారం పంచాయతీ కార్యాలయంలో మొక్క నాటుతున్న కేంద్ర బృంద సభ్యులు

## Co-Farming Campaign

Jeevan Aadhar society has conducted campaigns about the farming of commercial crops with the use of chemical fertilizers and side effects on human beings due to harmful fertilizers. In the view of some crop damages and suicide of the farmers, Jeevan Aadhar Society has explained and trained the farmers on farming techniques of Millets. Also explained the usages of millets and a healthy diet with the help of team members, district agriculture officers, sarpanches and officials of Kseshamudram and Nellikuduru mandals. Also, the villagers have seen a considerable profit in the cultivation of millets.

The farmers have requested to distribute the seeds by Jeevan Aadhar Society for the farming of the millets.

**Millet Farming Beneficiaries**

| S.No | District | Mandal | Villages | Names | Area | Yield |
|---|---|---|---|---|---|---|
| 1 | Mahabubabad | Keshamudram | Ayyagaripalli | Mallisheety Kanthamma | 0.1G | 7Kg |
| 2 | Mahabubabad | Keshamudram | Ayyagaripalli | Mllisheety Padma | 0.5G | - |
| 3 | Mahabubabad | Keshamudram | Ayyagaripalli | Chikkati Ayyema | 0.5 | - |
| 4 | Mahabubabad | Keshamudram | Ayyagaripalli | Mamidi Padma | 0.1 | - |
| 5 | Mahabubabad | Keshamudram | Ayyagaripalli | Chikkati Suramma | 0.5G | - |
| 6 | Mahabubabad | Keshamudram | Ayyagaripalli | Gajula padma | 0.1G | - |
| 7 | Mahabubabad | Keshamudram | Ayyagaripalli | Maygam Bichhaya | 0.1G | - |
| 8 | Mahabubabad | Keshamudram | Ayyagaripalli | Chikkati Rajarao | 0.2G | 5kg |
| 9 | Mahabubabad | Keshamudram | Ayyagaripalli | Maloth Bikya | 0.2G | 12kg |
| 10 | Mahabubabad | Keshamudram | Veerareddy palli | Banoth Venkanna | 0.1G | 8kg |
| 11 | Mahabubabad | Keshamudram | Veerareddy palli | Lavadiya Balu | 0.2G | 35kg |
| 12 | Mahabubabad | Keshamudram | Veerareddy palli | Banothu Kalpana | 0.5G | 4kg |
| 13 | Mahabubabad | Keshamudram | Veerareddy palli | Eslavath Peerya | 0.5G | - |
| 14 | Mahabubabad | Keshamudram | Veerareddy palli | Guguloth Peerya | 0.1G | - |
| 15 | Mahabubabad | Keshamudram | Veerareddy palli | Eslavath Rajan | 0.5G | - |
| 16 | Mahabubabad | Keshamudram | Veerareddy palli | Banoth Pikka | 0.5G | - |
| 17 | Mahabubabad | Keshamudram | Veerareddy palli | Banoth Monna | 0.1G | - |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 18 | Mahabubabad | Keshamudram | Veerareddy palli | Banoth Ramaswamy | 0.5G | - |
| 19 | Mahabubabad | Keshamudram | Veerareddy palli | Dharavath Balu | 0.1G | - |
| 20 | Mahabubabad | Keshamudram | Lalu Thanda | Banoth Srinu | 0.5G | - |
| 21 | Mahabubabad | Keshamudram | Lalu Thanda | Banoth Meyye | 0.1G | - |
| 22 | Mahabubabad | Keshamudram | Lalu Thanda | Jarpala Sangeetha | 0.5G | - |
| **Total** | | | | | **6.5G** | **71Kg** |

In few villages there is no yield because of rainfall issues.



Millet crop awareness by Jeevan Aadhar Society





Millet seed distribution in Ayyagaripalli and Veerareddypalli villages





Millet farm visit at Veerareddypalli Village

Millet crop yield of Veerareddypalli village

## చిరుధాన్యాలతో అధిక ఆదాయం

**కేసముద్రం, అక్టోబరు 18 :** రైతులు సంప్రదాయ పంటలను వదిలి మార్కెట్లో డిమాండ్ ఉన్న చిరుధాన్యాలను సాగు చేయాలని మండలంలోని లాలుతండా సర్పంచ్ బానోత్ రామన్న అన్నారు. తండా పరిధిలోని వీరారెడ్డిపల్లిలో జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో కల్పించిన అవగాహనతో బాలు అనే రైతు కొర్రలను సాగు చేశాడు. ఈ పంటను శుక్రవారం సొసైటీ అధ్యక్షురాలు సాక్రుబాయి పరిశీలించారు. కొర్రలను సాగు చేసి అధిక దిగుబడి సాధించిన రైతుకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## 'చిరుధాన్యాల సాగుతో అధిక లాభాలు'

**నెల్లికుదురు అక్టోబరు 20:** చిరుధాన్యాల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జీవన్ ఆధార్ సొసైటీ అధ్యక్షురాలు సాక్రుబాయి తెలిపారు. నెల్లికుదురు మండలం చిన్నముప్పారం గ్రామంలో చిరుధాన్యాల సాగు ప్రాచీన వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల వల్ల అనారోగ్యాలకు గురవుతున్నామన్నారు. మన పూర్వీకులు చిరుధాన్యాలైన సజ్జలు రాగులు , కొర్రలు అండుకొర్రలు సామెలు తిని ఆరోగ్యంగా జీవించేవారన్నారు. వాణిజ్య పంటల మోజులో పడి పోషకాహారం విషతుల్యంగా మారిందన్నారు. చిరుధాన్యాలకు మార్కెట్‌లో డిమాండ్ ఉందని, ప్రతీ రైతు సాగు చేసుకోవాలన్నారు.

*************************